కర్నూలు | నంద్యాల
వార్త
20 ఫిబ్రవరి 2023 సోమవారం పేజీలు 4


# రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల ప్రదర్శన ప్రారంభించిన ఎమ్మెల్యే



మహానంది, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:
ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో రాష్ట్రస్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలను శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఒంగోలుజాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలను ప్రతియేటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు పెద్ద పీట వేస్తుందని రైతుసంక్షేమంకోసం ఎన్నో కార్యక్రమాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మహానంది క్షేత్రంలో నందిసర్కిల్ వద్ద సుమారు రూ.2 కోట్ల సొంత నిధులతోల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. సీనియర్స్ బహుమతులకు సంబంధించిన రూ.1.25 ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రధాన బహుమతి దాతగా అందజేశారు. ఈకార్యక్రమంలో మహానంది మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, గోపవరం పుల్లయ్యయాదవ్, బండి శ్రీనివాసులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి ఎద్దుల బలప్రదర్శన తిలకించేందుకు వేలాదిగా తరలిస్తున్న ప్రజలు, భక్తులు తరలివచ్చారు.

# నేడు రాష్ట్ర గవర్నర్ శ్రీశైలం రాక..!

**- పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు : జిల్లా కలెక్టరు**

నంద్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:
నంద్యాల జిల్లా పరిధిలోని శ్రీశైల బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ సోమవారం హాజరుకానున్నట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. జిల్లాలోని శివనామస్మరణతో మారుమోగిన శ్రీశైల పుణ్యక్షేత్రం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టరు టి నిశాంతి, డిఆర్వో పుల్లయ్యల అధ్వర్యంలో ఆధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గవర్నర్ రాక సందర్భంగా పటిష్టమైన బందోబస్తు కార్య క్రమాన్ని చేపట్టారు. మహాశివరాత్రి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో రావడం జరుగుతుందని గవర్నర్ రాక కూడ కార్యక్రమం ఉండడంతో పోలీసుల అప్రమత్తమయ్యారు. వందల మంది పోలీస్ వ్యవస్థతో డేగ కళ్ళతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పూర్తి బందోబస్తు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.



# కన్నుల పండువగా.. మల్లన్న రథోత్సవం..!





శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో 9 వ రోజున కన్నుల పండువగా మల్లన్న రథోత్సవం నిర్వహించడం జరిగింది. ఆ పరమేశ్వరుడి దర్శన బాగ్యం కోరకు తండోపతండాలుగా తరలివచ్చి కన్నులారా విక్షించి తమను చల్లగా చూడు స్వామి భక్తులు మనసరా వేడుకున్నారు.అశేష భక్త జనసందోహం నడుమ బ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి వార్లు పురవీధుల్లో ఊరేగారు.ఓంనమ:శివయాఅంటూ శ్రీశైలం గిరులు మారుమ్రెగుతున్నాయి.బ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి దర్శన బాగ్యం కోరకు క్యూలైన్లు కిటకిటాలాడుతున్నాయి.శ్రీగిరిక్షేత్రం జనసంద్రమెయింది. అష్టదశ శక్తిపీఠం జోతిర్లింగ స్వరూపుడైన బ్రమరాంబా సమేత మల్లికార్జునుడి మహాశివరాత్రి బ్రహ్మోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.మహాశివరాత్రిని పురస్కరించుకోని నవాహ్నిక దీక్షతో పదుకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు తొమ్మిదోవ రోజైన ఆదివారంనాడు శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి.తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి.అనంతరం లోక కల్యాణ కోసం జపాలు,పారయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యవాహనాలు, రుద్రహోమం, చండీహోమం,కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.అదే విధంగా ఈ సాయంకాలం ప్రదోష కాల పూజలు,జపానుష్టానాలు,రుద్రపారాయణలు,హోమాలు జరపించబడుతున్నాయి.

• వివరాలు 2లో



## కమనీయం, రమణీయం..
# స్వామి అమ్మవార్ల కళ్యాణం..!



మహానంది, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:
ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్ల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆదివారం మహానంది క్షేత్ర పరిధిలోని కళ్యాణమండపం నందు ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని, ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాల అనంతరం స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు వేలాదిగా తరలించి స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించారు.

**ఆకట్టుకున్నర సాంస్కృతిక కార్యక్రమాలు:** మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అకట్టుకున్నాయి. ప్రధానం ఆలయ అధికారులు కేరళ వాయిద్యం భక్తులను ఆకట్టుకుంటుంది.

**భక్తులతో పోటెత్తిన మహానంది క్షేత్రం:** మహానంది క్షేత్రంలో బ్రహ్మోత్సవాల సందరభంగా భక్తులు వేకువజామునే వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకొన్నారు. కోనేరుల్లో పుణ్యస్నానాలు అచరించిన అనంతరం స్వామివారి దర్శనార్థం భకులు బారులుతీరారు. భక్తులతో మహానంది క్షేత్రం జనసంద్రంగా మారిపోయింది.



**సింహావాహానంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామి అమ్మవార్లు:** శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లు ఉదయం సింహావాహనంపై భక్తులకుదర్శనమిచ్చారు. పల్లకీలో అశీనులు గావించి ప్రత్యేక అలంకరణ చేసి పూజాకార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. పుష్ప పల్లకీపై స్వామి అమ్మవార్లు: శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామివార్లు కళ్యాణోత్సవం అనంతరం పుష్పపల్లకీలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన సుగంధ పరిమళ పుష్పాలతో చేసిన పల్లకీలో స్వామివారి సహితంగా పుష్పపల్లకిలో కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. అశేష జనవాహిని మధ్య స్వామివారి పుష్పపల్లకి సేవ జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, దాతలు తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు నగరంలో లివర్ జబ్బులకు అత్యాధునిక చికిత్స కేంద్రం..

**విఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో సౌత్ ఏషియన్ లివర్ క్లినిక్ ను ప్రారంభించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్.**

కర్నూలు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :
కర్నూల్ నగరంలో లివర్ జబ్బులకు సంబంధించి లివర్ మార్పిడి తో పాటు అత్యాధునిక చికిత్సలు అందు బాటులోకి రావడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. కర్నూల్ నగరంలోని వి ఆర్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ప్రముఖ లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జన్ టామ్ చెరియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సౌత్ ఏషియన్ లివర్ క్లినిక్ ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఏషియన్ లివర్ క్లినిక్ వైద్యులు డాక్టర్ చెరియన్ తో పాటు విఆర్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేతలు డాక్టర్ వాసు రెడ్డి, డాక్టర్ వినుషారెడ్డి తోపాటు ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సాయికుమార్, డాక్టర్ వివేష్ ,డాక్టర్ సదానంద్ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా హాస్పిటల్ లో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ



వెంకటేష్ మాట్లాడుతూ లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ తో పాటు లివర్ సిర్రోసిస్ వంటి తీవ్ర వ్యాధులకు డాక్టర్ చెరియన్ ఆధ్వర్యం లో అత్యాధునిక చికిత్సలు కర్నూల్ నగరంలో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. లివర్ జబ్బులను ప్రాథమిక ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స పొందితే అది లివర్ సిరోసిస్,లివర్ మార్పిడి వంటి తీవ్ర సమస్యలకు దారి తీయకుండా ఉంటుందని వివరించారు.లివర్ జబ్బులు ఆల్కహాల్ తీసుకున్న వారితో పాటు అనేక కారణాల వల్ల వస్తాయని, కాబట్టి ప్రతి ఒక్కరు లివర్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు .లివర్ జబ్బులను నిర్లక్ష్యం చేస్తే అది లివర్ క్యాన్సర్ కు దారి తీస్తుందన్నారు కర్నూల్ లో ఏర్పాటుచేసిన సౌత్ ఏషియన్ లివర్ క్లినిక్ సేవలను లివర్ జబ్బులతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సౌత్ ఏషియన్ లివర్ క్లినిక్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ టామ్ చెరియన్, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సాయికుమార్ మాట్లాడుతూ లివర్ జబ్బులు కేవలం మద్యపానం సేవించే వారిలోనే వస్తాయన్న అపోహ ఉందని కానీ లివర్ జబ్బులు రావడానికి అనేక కారణాలు ఉన్నాయని వివరించారు .కేవలం 30 శాతం మాత్రమే ఆల్కహాల్ తీసుకునే వారిలో లివర్ జబ్బులు వస్తాయని, ఇటీవల కాలంలో ఆరు నెలల చిన్నారులకు సైతం లివర్ జబ్బులు వచ్చినట్లు గుర్తించిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. సౌత్ ఏషియన్ లివర్ క్లినిక్ లో లివర్ జబ్బులతో బాధపడేవారు అధునాతన వైద్య చికిత్సను తీసుకోవచ్చని, సుదూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడవలసిన అవసరం లేదని తెలిపారు. తమ క్లినిక్ ప్రారంభించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే లివర్ మార్పిడి చికిత్సను ఆరోగ్యశ్రీలో చర్చల చేర్చేలా చూడాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కు వారు విజ్ఞప్తి చేశారు.

# కన్నుల పండువగా రామలింగేశ్వరుడి రథోత్సవం

నందవరం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:
శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురజాల శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం అవరణలో నిర్వహించిన రథోత్సవం కన్నులపండువగా జరిగింది. అంతకుముందు రోజు అర్ధరాత్రి 1.30 గంటల నుంచి 3 గంటల వరకు శివపార్వతుల కళ్యాణం ప్రభోవచనం నిర్వహించి భక్తులకు కనులవిందు చేశారు. రథోత్సవం సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు హరహర మహాదేవ అంటూ నినాదాలు చేయడంతో గురజాల గ్రామం శివ నామ స్మరణలతో మారుమోగింది. రథోత్సవం ప్రారంభం కంటే ముందుగా పురోహితులు వివిధ రకాలుగా హోమాలతో పాటు పార్వతీ పరమేశ్వరులకు అభిషేకం, కుంకుమార్చన, కార్య క్రమాలు జరపడంతో ఈ వేడుకలను తిలకించి రథోత్సవంలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈరథోత్సవం సందరభంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, రాజారెడ్డి, చైర్మన్ పెద్ద నరసింహులు, సర్పంచ్ పరమేష్, వీరస్వామి, ముగతి సర్పంచ్ వీరుపాక్షిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, రాజేష్ అయ్యతో పాటు బిజెపి నాయకులు నియోజకవర్గ కన్వీనర్ మురారి రెడ్డి, అయ్యపరెడ్డి, భీమేష్, లక్ష్మన్న, భీమన్న,బాష, భీమారెడ్డి, ప్రతాప్, చరణ్, కిరణ్, వెంకటేష్, నారాయణ, లోకేష్, కాశీం, రామన్న, రామాంజి, గోపాల్, టిడిపి నాయకులు బిసి సెల్ ఉపాధ్యక్షులు ముగతి వీరన్నగౌడ్, కాశీంవలి, డప్పు ఈరన్న, వీరేష్, రామకృష్ణారెడ్డి, బార్గవ్, బాలరాజు, వీరన్న తదితరులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి రథోత్సవంలో పాల్గొన్నారు.



# కళ్యాణ వైభోగమే..శివపార్వతుల కళ్యాణం..!





ఆస్పరి,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :
మహాశివరాత్రి సందర్భంగా ఐదురోజుల పాటు జరిగే పంచలింగేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండల్లో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన పంచలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వాహకులు శ్రీనివాసనాయన,రమాదేవి దంపతుల ఆద్వర్యంలో ఆదివారం శివపార్వతుల కళ్యాణం వైభోగమే అనే విధంగా వేదపండితులు రాజుస్వామి, అనిల్ స్వామి, సంతోష్ స్వామి,గురూజీ స్వాములు వేదమంత్రాలతో జరిపించారు. రాత్రి 12గంటలకు లింగోద్భవ సమయంలో జ్యోతిని వెలిగించారు. అనంతరం స్వామి వారికి ఆలయంలో గంగపూజ, పుష్పాభిషేకం, ఆకులపూజ,మహామంగళారతి నిర్వహించి 6గంటలకు లక్ష్మీనారాయణహోమం ,8గంటలకు గొరవయ్యల పాలపూజ నిర్వహించారు. 11గంటలకు శివపార్వతుల కళ్యాణం జరిపించారు. 12.30గంటలకు చిగిలి గ్రామానికి చెందిన నాగలింగయ్య స్వామి,మల్లికార్జునలు వీరభద్రస్వామి వేషాధారణ వేయడంతో భక్తులు,చిన్నారులను ఆకట్టుకుంది. 3గంటలకు భక్తుల చేత గండాదీపం, అంబలి ప్రసాదం అందించారు. సాయంత్రం 6గంటలకు శివపార్వతులను పల్లకిలో కూర్చోబెట్టుకుని గంధంతో నందికోలు సేవ మద్య బసవేశ్వరుడిని ఊరేగించారు. ఈ గంధం ఉత్సవంలో శ్రీనివాస నాయన, రమాదేవి దంపతులను భక్తులు గంధంతో ముంచెత్తారు. రాత్రి 8గంటలకు స్వామి వారికి ఉయ్యాల సేవ,9గంటలకు శ్రీ పంచలింగేశ్వర స్వామి నాట్యమండలి వారిచే పంచమాంకముల నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండే కాక చిరుమాన్‌దొడ్డి, చిగిలి,నగరూరు,హాలిగేర,ఆస్పరి తదితర గ్రామాల నుండే కాక కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చి శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ వెంకటేష్,ఎంపిటిసి లక్ష్మీ,పెద్దలు భీమన్న, నాగయ్య,వెంకటేష్,వీరేష్,సుధ, నాగరాజు, తిక్కయ్య, రంగన్న, మూకన్న, దాసు, రవిచంద్ర, రవీంద్రబాబు, భాస్కర్, ధర్మరాజు పాల్గొన్నారు.

# రేపటినుండి శ్రీ రాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాలు

- 22న 402వ పట్టాభిషేక మహోత్సవం
- 26న 428వ వర్ధంతి(జన్మదిన) వేడుకలు
- అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు
- అధిక సంఖ్యలో పాల్గొననున్న భక్తులు

మంత్రాలయం,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:
భక్తుల ఇలవేల్పు,కొలిచే వారి కొంగు బంగారంగా విరజిల్లుతున్న శ్రీ రాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాలు రేపటి నుండి శ్రీమఠంలో ఘనంగా ప్రారంభం కానున్నాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించడానికి శ్రీమఠం అధికారులు ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ వేడుకలు 21వ తారీఖు నుండి 26వ తారీఖు వరకు అనగా సుమారు ఆరు రోజుల పాటు నిర్వహిస్తారు.ఈ ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ మూర్తులకు నిత్య పూజలైన సుప్రభాత సేవ,నిర్మల విసర్జన సేవ,రాయర పాదపూజ,అష్టోదకం,కనకాభిషేకం,పంచామృతాభిషేకం తదితర పూజలతో పాటు విశేష పూజలు నిర్వహిస్తారు.ఈ వేడుకల్లో భాగంగా అధ్యాత్మిక సేవలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఇందులో బాగంగా భరతనాట్యం,భజన గీతాలు,సంగీత కచేరి,దాసవాణి తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏరాప్టు చేశారు.ఈ నెల 22వ తారీఖున శ్రీ రాఘవేంద్రస్వామి 402వ పట్టాభిషేక మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.అదేవిధంగా 26వ తారీఖున శ్రీ రాఘవేంద్రస్వామి 428వ వర్ధంతి(జన్మదిన) వేడుకలు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా టిడిపి దేవస్థానం నుండి టిటిడి అధికారులు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.ఈ ఉత్సవాల సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి శ్రీ రాఘవేంద్రస్వామి అనుగ్రహ అవార్డులను పీఠాధిపతి చేతులమీదుగా అందిచి అశీర్వదిస్తారు.ప్రముఖ రచయితలు రచించిన పుస్తకాలను పీఠాధిపతి వారిచే విడుదల చేస్తారు.ఆరు రోజుల పాటు భక్తులకు శ్రీమఠం ప్రాకారంలో

2లో





# ఈనెల 21,22తేదిల్లో భానుముక్కల శ్రీ పెద్దమ్మ తల్లి జాతరకు ఏర్పాట్లు సర్వం సిద్ధం

**- 22న ట్రాఫిక్ నిబంధనలు పాటించండి**
**- సీఐ సుబ్బరాయుడు**

**బనగానపల్లెరూరల్,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం భానుముక్కల గ్రామంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయినట్లు గ్రామపెద్దలు తెలియజేశారు. అదే విధంగా ఈనెల 22వ తేదిన జరిగే పెద్దమ్మ జాతర మహోత్సవానికి హాజరయ్యే భక్తులు, బంధువులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని బనగానపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బరాయుడు ఆదివారం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులను చల్లగా చూస్తూ అంటు వ్యాధుల నుండి రక్షిస్తూ తమ పంటలను పచ్చగా ఉండేలా చేస్తూ తమ గ్రామాన్ని భూతప్రేతాల నుండి రక్షిస్తూ గ్రామ పొలిమేరలో సదా కాపుకాస్తూ ఉండే పెద్దమ్మ తల్లి జాతరను పది సంవత్సరాల అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరి 21,22వ తేదీల్లో ఘనంగా వైభవపేతంగా నిర్వహించేందుకు భానుముక్కల గ్రామ రైతు సంఘం పెద్దలు,నాయకులు నిర్ణయించిన విషయం విదితమే.ఈ మేరకు భానుముక్కల గ్రామంలో కొలువైన శ్రీ పెద్దమ్మ తల్లి జాతర ఏర్పాట్లు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉమ్మడి బనగానపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని జుర్రేరువాగు అవతలి గట్టున ఉండే భానుముక్కల గ్రామం పూర్వం నుంచి ప్రత్యేకంగా గ్రామంగా గుర్తింపు కలిగి ఉంది.జుర్రేరు వాగు గట్టున ఇవతలి వైపున బనగానపల్లె నందన చక్రవర్తుల,నవాబుల ఏలుబడికి కీలక కేంద్రంగా ప్రత్యేకత కలిగి ఉండగా భానుముక్కల వ్యవసాయపరంగా ఆధారపడి జీవనం సాగించే రైతన్నలకు కేంద్రంగా ఉండేది.ఈ ప్రత్యేకత కారణంగా అక్కడి రైతు సంఘం ఆధ్వర్యంలో భానుముక్కల గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి కొలువైంది.ఈ పెద్దమ్మ తల్లికి ప్రతి ఏటా ఉగాది పర్వదినాన అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి పూజలు చేయడం ఆనవాయి తీగా వస్తుంది.అయితే రైతు సంఘం,గ్రామపెద్దల ఆధ్వర యంలో గతంలో మూడు,ఐదు,ఏడు,తొమ్మిది, పదకొండు అనే బేసి సంఖ్యల ప్రకారం ఆయా సంవత్సరాలలో గ్రామ దేవత జాతరను జరుపుకోవడం ప్రతీతి.అయితే కొన్ని అనివార్య కారణాలతో ఆయా ఏడాదుల్లో శ్రీ పెద్దమ్మ తల్లి జాతర జరపక పోయినప్పటికి ఈ ఏడాది పదకొండు సంవత్సరాలు పూర్తి కానుండడంతో ఫిబ్రవరి 21,22వ తేదిలలో పెద్దమ్మ తల్లి జాతరను జరుపుకోవాలని గ్రామపెద్దలు, రైతు సంఘం నాయకులు నిర్ణయించారు.దీనితో బనగానపల్లె పరిధిలోని భానుముక్కలలో రెండు నెలల క్రితం నుంచి జాతర సందడి నెలకొంది.విశేషం ఏమిటంటే బనగానపల్లె పంచాయతీ పరిధిలో భానుముక్కల ఉన్నప్పటికి పూర్వం నుంచి భానుముక్కల రెవెన్యూ రికార్డుల్లో ప్రత్యేక గ్రామంగా గుర్తింపు పొందడమేకాక జాతర కూడా ఆ గ్రామానికి సంబంధించినవారే జరుపుకుంటారు.దీనితో బనగా నపల్లె వాసులు ఆ జాతరకు ఆహ్వానం మేరకు అతిథులుగా వెళ్లడం తప్ప భానుముక్కల జాతరకు ఎలాంటి సంబంధం ఉండదు.

**22న ట్రాఫిక్ ఆంక్షలు పాటించండి**
**సీఐ సుబ్బరాయుడు :**

ఫిబ్రవరి 21,22 తేదిల్లో శ్రీ పెద్దమ్మ తల్లి జాతర సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు.22 ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు సిమెంట్ లారీలు,పెద్ద ట్యాంకర్లు పట్టణంలోనికి అనుమతించమని తెలిపారు. బస్టాండ్, పోలీస్‌స్టేషన్ మరియు ఎల్ఐసీ ఆఫీస్ మీదుగా పట్టణంలోనికి వచ్చే వాహనాలు అన్ని కూడా పంచాయతీ ఆఫీస్ దగ్గర మళ్లించి తెలుగుపేట,బీవీ సుబ్బారెడ్డి ఫంక్షన్‌హాల్ వైపునకు వెళ్లాలని తెలిపారు.జీఎం టాకీస్,ఆస్థానం వైపు నుండి వచ్చే వాహనాలు అన్ని పాతబస్టాండ్ నుండి శివనందినగర్ వైపుకు వెళ్లాలన్నారు. కోవెలకుంట్ల వైపు నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు గులాంనబీపేట వద్ద నుండి కైపు మీదుగా బనగానపల్లె పట్టణానికి రావాలన్నారు.అవుకు వైపు నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు ఏపీ మోడల్ స్కూల్ దగ్గర నుంచి తరలించి జీఎన్ఎస్ఎస్ కెనాల్ మీదుగా పట్టణంలోనికి రావాలన్నారు.అదే విధంగా కార్లు ఎస్సార్బీసీ కెనాల్ రూట్ ద్వారా పట్టణంలోనికి రావాలన్నారు.ఎవరు కూడా రోడ్ల మీద వాహనాలను పార్కింగ్ చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకూడదని ఈ సందర్భంగా బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు హెచ్చరించారు.

## కన్నుల పండువగా మల్లన్న రధోత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి19,ప్రబాతవార్త** కన్నుల పండువగా మల్లన్న రధోత్సవం:-మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని సాయంకాలం స్వామిఅమ్మవార్ల రధోత్సవం జరిపించబడింది.రధోత్సవంలో సంప్రదాయాన్ని అనుసరించి ముందుగా రధాంగపూజ,రధాంగహోమం,రధాంగబలి కార్యక్రమాలు జరిపించబడ్డాయి.రధాంగబలిలో వసంతంలో నింపిన గుమ్మడికాయలు,కొబ్బరికాయలు,కుంభం(అన్నరాశి)సాత్వికబలిగా సమర్పించడం జరిగింది. తరువాత శ్రీస్వామి అమ్మవార్లను రధంపైకి వేంచేబు చేయించి రధోత్సవం జరిపించబడింది.ఈ రధోత్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలగిపోతాయని,కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది.రధోత్సవాన్ని పురస్కరించుకోని బంతి,చామంతి,గులిబీలు,కాగాడాలు,కనకంబరాలు 11 రకాల పుష్పాలతో అలంకరించడం జరిగింది.

**భక్త జనసందోహం నడుమ తెపోత్సవం:-**బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని రాత్రి 8.00గంలకు శ్రీస్వామి అమ్మవార్లకు తెపోత్సవం నిర్వహించడం జరిగింది.ఆలయ పుష్కరిణి వద్ద ఈ తెపోత్సవం కార్యక్రమం జరిపించబడింది.ఈ తెపోత్సవ కార్యక్రమంలో ముందుగా ఆలయ ప్రాంగణంలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు షోడశోపచారపూజలు నిర్వహించబడ్డాయి.తరువాత ఉత్సవమూర్తులను ఆలయ రాజగోపురం నుండి పుష్పాలంకృత పల్లకీలో ఊరేగింపుగా తోడ్కోని వచ్చి పుష్కరిణిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తెప్పపై వేంచెబు చేయించి విశేష పూజాదికాలను నిర్వహించబడ్డాయి,తరువాత మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో ఎంతోశాస్త్రోకంగా ఈ తెపోత్సవం నిర్వహించబడింది.కాగా వివిద రకాల పుష్పాలతో చేసిన ప్రత్యేక అలంకరణతో,విధ్యుత్‌దీపాలంకరణతో ఈ తెప్ప ఎంతో కళాత్మకంగా రూపొందిచబడింది.తెప్ప అలంకరణ గాను ఎరుపుబంతి,పసుపు బంతి,తెల్లచేమంతి తదితర పుష్పాలను వినియేగించడం జరిగింది.తెప్పోత్సవాన్ని ధర్శించుకోవడం వలన శ్రేయస్సు కలుగుతుంది. శత్రుబాధలు తొలగిపోతాయి.కోర్కెలు నెరవేరుతాయి.ముఖ్యంగా సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయి.శ్రీస్వామిఅమ్మవార్ల రధోత్సవ ఊరేగింపులో కోలాటం,చెక్కభజన,రాజబటుల వేషాలు,జాంజ్‌పథక్, జానపద పగటి వేషాలు,గోరవనృత్యం, బుట్టబొమ్మలు,తప్పేటచిందు బీరప్పడోలు,నందికోలసేవ, ధమరుకం, చిడతలు,శంఖం,పిల్లన్నగ్రోవి తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి. శ్రీశైలం ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న దంపతులు,మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి,సభ్యులు మేరాజోత్ హనుమంత్ నాయక్, వీరుపాక్షయ్యస్వామి,అర్చకస్వాములు,వేదపండింతులు,దేవస్థానం అధికారులు,భక్తులు పాల్గొన్నారు.

## _రేపటినుండి శ్రీ రాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాలు

**తరువాయి..** పురోహితులు,పండితులతో ప్రవచనాలు అందిస్తారు.ఈ ఉత్సవాలలో ఏపి నుండే కాక తెలంగాణ,కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడు,కేరళ తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. భక్తులకు శ్రీమఠం ఆధ్వర్యంలో వివిధ రకాల ఉచిత సేవలను అందిస్తారు.ముఖ్యంగా ఉచిత అన్నదానం,వసతి సౌకర్యం,వాహనాల పార్కింగ్,భక్తుల భద్రత,సిసి కెమెరాలు,పరిమళ ప్రసాదం,తాగునీరు తదితర సేవలను అందించనున్నారు.ఏఏఓ మాధవశెట్టి,జోనల్‌మేనేజర్ శ్రీపతి ఆచారి,మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.సిఐ శ్రీనివాసులు,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు ఆధ్వర్యంలో భక్తులకు నిత్యం రక్షణ కల్పించనున్నార్లు.

## అంగరంగ వైభవంగా శ్రీ సిద్ధలింగేశ్వర స్వామి రథోత్సవం

**హొళగుంద,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామంలో అశేష జనవాహిని మధ్య శ్రీ సిద్ధలింగేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం గ్రామంలో వెలసిన శ్రీ సిద్ధలింగేశ్వర స్వామికి గ్రామస్తులు ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించి పిండివంటలతో నైవేద్యం సమర్పించారు. రథోత్సవం సందర్భంగా చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి ముఖ్యఅతిథిగా కార్యకర్తలతో హాజరై స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి విరుపాక్షి



మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నరేళ్ల సుపరిపాలనలో రాష్ట్రప్రజలందరు సుఖసంతోషాలతో వర్ధిల్లుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో సిఎం జగన్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో తనయుడు జగన్ నడుస్తూ రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చార న్నారు. నిరుపేదల కోసం ఎన్నో అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతిఒక్కరి ఇంటి వద్దకే అందచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సిఎం జగన్ ఆదర్శంగా నిలిచాడన్నారు. చిప్పగిరి మాజీ మండల కన్వీనర్ ఓబులేషు,హొళగుంద మండల వైకాపా సీనియర్ నాయకులు కోగిలతోట శేషప్ప,హొళగుంద మండల నాయకులు హఫీజ్, ఇమాన్, నాయకులు పెద్దయ్య, మాజీ ఎంపిటిసి మల్లికార్జున,మహానంది తదితరులున్నారు.

## బ్లడ్ సంబంధిత వ్యాధితో భాదపడుతున్న చిన్నారికి ఆర్థిక సహాయం

**పత్తికొండ,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** మండలంలోని చందోలి గ్రామానికి చెందిన కె.లక్ష్మన్న కుమారుడు 9సం॥లకే జశ్వంత్ కుమార్ బ్లడ్‌కు సంబంధిత వ్యాధి రావడం వలన ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పడం జరిగింది. ఈ అబ్బాయి ఆపరేషన్ కొరకు రూ.25నుంచి రూ.30లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలియజేశారు. నిరుపేద అయిన లక్ష్మన్న తమ కుమారుడి ఆపరేషన్ కొరకు ఎవరైన దాతలు స్పందించి సహాయ,సహకారాలు అందచేయాలని కోరగా సోనూసూద్ మరియు హర్ష సాయి బ్లడ్ డొనేషన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూదేకొండ పెదరాయుడు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మద్దిలేటి మాదాసి–మాదారి కురువ మరియు హర్ష సాయి,సోనూసూద్ బ్లడ్ డొనేషన్ జిల్లా సంఘం వారు ఆదివారం చందోలి గ్రామానికి చేరుకుని ప్రస్తుతం వాళ్ల తిండి ఖర్చుల కోసం రూ.5వేలు అందచేసి ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపి వీలైనంత త్వరగా దాతల ద్వారా మీ అబ్బాయి ఆపరేషన్‌కు అయ్యే ఖర్చులను సేకరిద్దాం అని తెలిపారు. దాతలు 7396394008ఫోన్ పే ద్వారా సహకారం అందించాలన్నారు.

## ఉపాధ్యాయ రంగ సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపు

**- యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక**

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త ;** ఆదోని మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా వై.రామాంజనేయులు, సహాధ్యక్షులుగా హెచ్.సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రాజాహుసేన్, ట్రెజరర్ నాగేంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయరంగ సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు. ఉపాధ్యాయ రంగ సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సహకరించిన అందరికీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యవర్గానికి ఎన్నికల అధికారిగా దావీదు, ఎన్నికల పరిశీలకులు పి.నాగలక్ష్మి, ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి దేవపాల్, జిల్లా సహ ఉపాధ్యక్షులు జీవిత, జిల్లా కార్యదర్శి లింగప్ప, ఐ.క్రిష్ణమూర్తి, నాయకులు భోజరాజు, మల్లయ్య, పెద్దయ్య, నరసయ్యగౌడ్, శివకుమార్గౌడ్, శ్రీకాంత్, సుధాకర్, జనార్ధన్, నారాయణ, బసప్ప, జంభులింగయ్య, భాగ్యలక్ష్మి, లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

**ఆస్పరి,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పంచలింగేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు శ్రీనివాసనాయన,సర్పంచ్ వెంకటేషులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలో శ్రీ పంచలింగేశ్వర స్వామి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించినట్లు ఆర్గనైజర్స్ ఓబులేషు,సుధాకర్,రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డీ పోటీలలో దాదాపు 30టీంలు పాల్గొన్నాయన్నారు. ప్రతిఒక్కరు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణించడం వల్ల మానసికంగా,శారీరకంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. కబడ్డీ పోటీలు ఆడేటప్పుడు స్నేహభావంతో పోటీల్లో ఆడాలన్నారు. కబడ్డీ పోటీలలో గొడవలకు తావివ్వకుండ ప్రశాంతంగా ఆడి గ్రామానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేయనున్నట్లు తెలిపారు. నాయకులు సోమన్న,భీమన్న, చిన్నారెడ్డి,నారాయణ,నాగన్న,వెంకటేష్,నాగరాజు,అర్బన్ నరసప్ప తదితరులున్నారు.

## జగన్ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేస్తోంది

**నంద్యాల టెక్కె, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః** ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేస్తు మూసివేయాలని చుస్తుందని వెంటనే ఆ ప్రతిపాదనను మిరమించుకోవాలని యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం యూటిఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పివి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జె సుధాకర్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వం పాఠశాల విద్యను ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తుందని ప్రజల నిరసనలను, ఉపాధ్యాయ సంఘాల ఉద్యమాలను పట్టించు కోవడం లేదన్నారు. 50 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే వాటిని భర్తీచేయకుండా ఉన్న ఉపాధ్యాయు లతోనే పాఠశాలలను నడపడానికి ప్రయత్నిస్తుందని దీంతో ప్రాథమిక పాఠశాలలు బలహీనమయ్యాయన్నారు. గత సంవత్సరం 84,85,117 జిఓలను తీసుకువచ్చి 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలకు తరలించడంతో 4,250 ప్రాథమిక పాఠశాలలు దెబ్బతిన్నాయన్నారు. గతంలో ఒక్క పాఠశాలను మూసివేయడం జరగదని జగన్ ప్రకటించారని నేడు అధికారంలోకి రాగానే పాఠశాలలను ముక్కముక్కలుగా విభజించారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మాతృబాష మాధ్యమాలను రద్దుచేసి ఉపాధ్యాయుల పనిభారాన్ని తగ్గించాలని, ఖాళీలను వెంటనే భర్తీచేయాలని ప్రమాణాలకను గుణంగా విద్యను అందించేలా చూడాలన్నారు.యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ జాకీర్ ఉశేన్,జిల్లా కార్యదర్శి శాంతిప్రియ, వివి రాంమోహన్, సత్యప్రకాష్, బాబాఫకృద్దిన్, బాలాజీ, రామకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

## హోరా హోరిగా పొట్టేళ్ళ పందెం పోటీలు

**నందికొట్కూరు,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** శ్రీకాశీచంద్రమౌళీశ్వరస్వామి తిరుణాల సంధర్భంగా మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో ఆదివారం పొట్టేళ్ళ పందెం పోటీలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలను గ్రామ సర్పంచ్ రవియాదవ్, కస్టమ్స్ అధికారి వేల్పుల ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. దీంతో వివిధ ప్రాంతాల నుండి పోటీలకు వచ్చిన పొట్టేళ్ళు హోరాహోరీగా తలపడ్డాయి. పోటీలో గెలుపొందిన పొట్టేళ్ళ యజమానులకు మొదటి బహుమతిని వెంకటరమణ రూ.10వేలు, రెండవ బహుమతిని సహకార సంఘం సి.ఇ.ఓ.మొల్లరబ్బానీ రూ. 8వేలు, మూడవ బహుమతి రూ.6వేలు శ్రావణ్, తిరుమలేష్, నాలుగవ బహుమతి రూ.4వేలు గొల్ల సవారి కుటుంబీకులు విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కిరణ్‌కుమార్‌రెడ్డి, మధుయాదవ్, వైకాపా నాయకులు అమర్‌నాథ్, ఈడిగమద్దిలేటి, శంకర్‌గౌడ్, పాలశ్రీరాములు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కబడీ పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచిన శకునాల

**పగిడ్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా యాదవ, కురువసంఘాల అధ్వర్యంలో మండల కేంద్రమైన పగిడ్యాల బంగ్లా సర్వేశ్వరఆలయం సమీపంలో శనివారం రాత్రి కబడీ పోటీలను మాజీ జెడ్పీటీసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న, ఎస్ఐ నాగార్జున ప్రారంభించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడీ పోటీలలో మొదటి స్థానంలో శకునాల కబడీ జట్టు నిలిచింది. రెండవ స్థానంలో మిట్టకందాల కబడీజట్లు, మూడవ స్థానంలో దామగట్ల కబడీ జట్టు, నాల్గవ స్థానంలో ప్రాతకోట కబడీ జట్టు నిలిచింది. మొదటి బహుమతి రూ. 12,000లు,రెండవ బహుమతి రూ. 10,000లు, మూడవ బహుమతి రూ. 8,000లు, నాల్గవ బహుమతి రూ. 5,000లు దాతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాల శేషన్న, యాదవ కురువ సంఘాల నాయకులు శెట్టిమాన్ మధు,జమ్మన్న, పెద్ద నర్సింహులు, సంఘ పెద్దలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణలతో మారుమోగిన శైవక్షేత్రాలు

**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః** మండలంలోని ఓంకారం, కృష్ణనంది, శివనంది శివనామ స్మరణలతో మారుమోగాయి. మండలవ్యాప్తంగా శివరాత్రి వేడుకలను ప్రజలు, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో మహాదేవునికి రుద్రాభిషేకాలు, అర్చనలు, పూజలు చేశారు. శైవక్షేత్రాల్లో మహాదేవున్ని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఓంకార క్షేత్రంలో ఆలయ ఇఒ నాగప్రసాద్, ఆలయ చైర్మన్ అన్నెం విశ్వనాథ్‌రెడ్డి అధ్వర్యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గంగా ఉమ సమేత ఓంకార సిద్దేశ్వరస్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆదివారం నందివాహన సేవ అత్యంత వైభవంగా జరిగింది. సోమవారం రథోత్సకార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుందని ఇఒ, చైర్మన్‌లు తెలిపారు. రథోత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని మహాదేవుని అశీస్సులు పొందాలని వారు తెలిపారు. ఓంకార సిద్దేశ్వరస్వామి దేవస్థానం నందు ప్రభను మణికంఠాపురం గ్రామస్థులైన కీ.శే.ఆరిమండ వీరారెడ్డిగారి కుమారులు భాస్కర్‌రెడ్డి, సంజీవరెడ్డి, వెంకటరామిరెడ్డి, ప్రభను కట్టడం జరిగిందన్నారు. ప్రభను ఇప్పటి వరకు ఓంకారంలో 6 సార్లు కట్టడం జరిగిందన్నారు.

**ఓంకార క్షేత్రంలో ఉచిత వైద్యశిబిరాలు:** ఆలయ ఇఒ నాగప్రసాద్, చైర్మన్ అన్నెం విశ్వనాథ్‌రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటి అధ్వర్యంలో భక్తులకు మందులు పంపిణి చేయడం జరిగింది. ఓంకార క్షేత్రానికి వచ్చే భక్తులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నారాయణపురం ప్రభుత్వాసుపత్రి వైద్యులు డా.కిరణ్‌కుమార్ తెలిపారు. అలాగే రెడ్‌క్రాస్ సొసైటి అధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు పలు రోగాలకు మందులు అందజేస్తున్నామని తెలిపారు. గత రెండు రోజుల నుంచి ఈవైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో చంద్రశేఖర్, ఎంఎల్‌హెచ్‌పి జ్యోతి, మధుకామేశ్వరీ, ఎఎన్ఎం శ్వేతా,ఎఫ్ఎన్ఓ ముబీనా, ఆశావర్కర్లు జయమ్మ, జోజమ్మ, రెడ్‌క్రాస్ సభ్యులు, శ్రీను, షరీఫ్, మోహన్, ఇమ్రాన్‌లు పాల్గొన్నారు

## ప్రీమియర్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు

**నందికొట్కూరు,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** పట్టణంలోని నారాయణ ఈ టెక్నో పాఠశాలలో ప్రీమియర్ జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఆదివారం నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజియం ప్రశాంత్‌కుమార్, గౌరవ అధిదులుగా చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, జోనల్ కో–ఆర్డినేటర్ శివకుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని, క్రీడలలో మానసిక ఉల్లాసం,ప్రశాంతత లభిస్తుందన్నారు. అనంతరం క్రీడలలో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్‌స్థాయి ప్రిన్సిపాల్స్, క్రీడాకారులు, కో–ఆర్డినేటర్లు, స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్.ఎం. వెంకటేశ్వర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**ఆలూరు,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** పట్టణంలోని కోటవీధిలో వెలసిన శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా శనివారం అర్ధరాత్రి సమయంలో ఆలయ అర్చకులు మల్లికార్జున స్వామి,ఎర్రిస్వామిల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది మహాశివరాత్రి రోజున (జాగరణ)ఆయురారోగ్యాలతో సుఖసంతోషాల కొరకు లోకకళ్యాణం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తాదులు,ఆలయ కమిటీ పెద్దలు పాల్గొని విజయవంతం చేసినట్లు తెలిపారు.

## కళ్యాణోత్సవంలో వైకుంఠం మల్లికార్జునచౌదరి

**ఆస్పరి,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండల్లో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన పంచలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని నిర్వాహకులు శ్రీనివాసనాయన,రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం శివపార్వతుల కళ్యాణోత్సవానికి ఆలూరు టిడిపి మాజీ ఇంచార్జ్ వైకుంఠం మల్లికార్జునచౌదరి పాల్గొన్నారు. ముందుగా ఆలయ నిర్వాహకులు ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. వైకుంఠం మల్లికార్జునచౌదరి ఆధ్వర్యంలో భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మాజీ జడ్‌పిటిసి దేవేంద్రప్ప, ఆస్పరి మాజీ మండల కన్వినర్ శ్రీనివాసగౌడ్,ఆలూరు మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ సాలీసాహెబ్,ఈరన్ననాయుడు,తాయన్న,ధర్మరాజు,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం..రమణీయం.. పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం

**దేవనకొండ,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలోని శంకర దేవాలయం,శివాలయం దగ్గర మరియు పల్లెదొడ్డి,కప్పట్రాళ్ల,పి కోటకొండ తదితర గ్రామాల్లో పార్వతీ,పరమేశ్వరుల కళ్యాణోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పార్వతీ,పరమేశ్వరుల కళ్యాణోత్సవంను తిలకించడానికి గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణోత్సవంను తిలకించారు. అలాగే సాయంత్రం దేవనకొండలో శంకర దేవాలయం నుండి పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను ఊరేగింపు నిర్వహిస్తూ రథోత్సవం లాగారు. రథోత్సవాన్ని తిలకించడానికి భక్తాదులు,ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పల్లెదొడ్డి గ్రామంలో పార్వతీ,పరమేశ్వర విగ్రహాలను పల్లకిలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు. పల్లెదొడ్డి గ్రామంలో పార్వతీ,పరమేశ్వర కళ్యాణోత్సవం,రథోత్సవం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## కమనీయం శ్రీ కాశీవిశ్వనాథుని రథోత్సవం

**తంగెడంచ(జూపాడుబంగ్లా), ఫిబ్రవరి 19 , ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలం తంగెడంచ గ్రామంలో వెలసిన శ్రీ కాశీవిశ్వనాథ స్వామి రథోత్సవం ఆదివారం సాయంత్రం కమణీయంగా సాగింది. శనివారం అర్ధరాత్రి లింగోద్భావం అనంతరం స్వామివారి కళ్యాణమహోత్సవం జరిగింది. అనంతరం స్వామివారిని పల్లకిలో కూర్చోబెట్టి ఊరేగింపు నిర్వహించారు. ఉదయం రథం వద్ద నిత్యహోమం, బలిహారణం, మధ్యాహ్నం మహానివేదన, సాయంత్రం 5.40 గంటలకు అలంకరించిన రథంపై కాశీవిశాలాక్షమ్మ విగ్రహాలను కూర్చుండబెట్టి ఆలయ ధర్మకర్త యోగేశ్వరగౌడ్ కుటుంబీకులు రథాన్ని ప్రారంభించారు. రథశాల నుంచి ప్రారంభమై సుంకులమ్మ గుడి, కెజిరోడ్డు మీదుగా రామాలయం వరకు సాగింది. భక్తజన సందోహం మధ్య సాగిన రథం ముందు బాణసంచా పేలుస్తూ భక్తుల కోలాహలంతో రథం ముందుకు కదిలింది. రథోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడివేముల మండలం గని గ్రామానికి చెందిన భజ బృందం నిర్వహించిన చెక్క భజన భక్తులను ఆకట్టుకుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ వెంకటసుబ్బయ్య ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ రామయ్య, కానిస్టేబుల్ దస్తగిరి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈదుల ఈశ్వరరెడ్డి, చెన్న కేశవగౌడ్, శివకుమార్‌గౌడ్, గ్రామ నాయకులు,ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## విఆర్ఏ మృతికి సంతాపం

**తుగ్గలి,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త ;** మండల కేంద్రమైన తుగ్గలిలో విఆర్ఏగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు మృతి చెందాడు. ఆదివారం తహశీల్దార్ రవి,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి,ఆయా గ్రామాల విఆర్ఓలు రెహమాన్,వెంకట్రాముడు,కాశీ రంగస్వామి పలువురు విఆర్ఓలు,విఆర్ఏలు వెంకటేశ్వర్లు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే విఆర్ఏ అంత్యక్రియ ఖర్చులకు తహశీల్దార్ రవి ఆర్థిక సహాయాన్ని అందచేశారు. విఆర్ఏ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.

## శివుడిని కించపరిచేవిధంగా పోస్టులు పెట్టడం వారి అహంకారానికి నిదర్శనం

**కర్నూలు రూరల్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** వైసిపి పార్టీశ్రేణులు పరమ శివుడిని కించపరిచే విధంగా ట్విట్టర్ వేదికగా పోస్టులు పెట్టడం వారి అహంకారానికి నిదర్శనమని కోడుమూరు బిజెపి నియోజకవర్గ కన్వినర్ మీసాల ప్రేమ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు సోషల్ మీడియా ద్వారా నిరసన అలాగే 12గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ప్రతి మండలంలోని శివాలయంలో పదిమంది బిజెపి కార్యకర్తలతో నిరసన కార్యక్రమాలు తెలపాలని పార్టీ హైకమాండ్ నిర్ణయాల మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పార్టీ శ్రేణులు ట్విట్టర్ వేదికగా పోస్టులు పెట్టరని ఇది వారి అహంకారానికి నిదర్శనమని ఈ పోస్టులను బిజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. భగవంతుని స్థానంలో ముఖ్యమంత్రిని చూడడం వారికి మంచిది కాదని ఆయన అన్నారు. దీనివలన హిందూ మనోభావాలు దెబ్బతింటాయని వారన్నారు. బిజెపి రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు వైసిపి ప్రభుత్వం బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల బిజెపి అధ్యక్షుడు బెస్త వీరన్న, ప్రధాన కార్యదర్శి గంగాధర్,సద్దుల మధు కిషోర్,కృష్ణ,శేఖర్,హేమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారకరత్నకు ఘననివాళి

**బనగానపల్లెరూరల్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన నియోజకవర్గ బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు పొంగని పవన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నందమూరి తారకరత్న చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పవన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నందమూరి తారకరత్న మృతి చాలా బాధాకరమన్నారు.అదే విధంగా ఆయన సినీ రంగంలో తనదైన ముద్రను చాటుకున్నరన్నారు.ప్రస్తుత రాజకీయ రంగంలో మరియు సినీ రంగంలో ఎదుగుతున్న తరుణంలో తారకరత్న మృతి చెందడం అటు నందమూరి కుటుంబానికి,నందమూరి అభిమానులకు అదే విధంగా తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని పవన్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఏది ఏమైనప్పటికి నందమూరి తారకరత్న ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్టోర్ ఖాసీం,ఖాజా,సుబ్రహ్మణ్యం,బషీర్,ఖాజా హుస్సేన్,లక్ష్మన్న,ఆభిక్ హుస్సేన్,నాసీర్,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## యాగంటి క్షేత్రంలో ఉచిత వైద్యశిబిరం

**బనగానపల్లెరూరల్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని యాగంటిక్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అయిన ఆదివారం ఆలయ పరిసరాల్లో పాతపాడు సచివాలయం పరిధిలో మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శివశంకరుడు ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శివశంకరుడు,ఎంపీహెచ్ఈవో నల్లగట్ల వెంకటేశ్వరులు మాట్లాడుతూ స్వామి వారి దర్శనార్థం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అనారోగ్య సమస్యల గురైతే ప్రథమ చికిత్స అందించేందుకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.ఎండలు తీవ్రంగా ఉండడంతో భక్తులు అస్వస్థత లోనైతే ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్తగా వైద్యశిబిరం నిర్వహించామన్నారు. ఈ వైద్యశిబిరంలో ఎన్‌కె రత్నాచారి,సబ్‌యూనిట్ ఆఫీసర్,ఏఎన్ఎంలు ఎస్.విజయలక్ష్మి,నాగలక్ష్మి,గ్రేషమ్మ,రాణిలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై కక్షసాధింపు విడనాడాలి

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని ఇందుకునిరసనగా దశలవారిగా పోరాటానికి సిద్దం కావాలని ఏపీటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి శివయ్యలు డిమాండ్‌చేశారు. ఆదివారం ఏపీటిఎఫ్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామిలు అమలుచేయకపోగా రివర్స్ పిఆర్సీ ఇచ్చి మోసం చేశారన్నారు. 01-07-2013 నుంచి ప్రారంభమయ్యే 12వ పిఆర్సీ కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. తరగతుల విలీనం పేరుతో 4 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమై డ్రాపౌట్స్‌గా మారడం, ప్రైవేట్ బాట పట్టడం చేశారన్నారు. 3,4,5 తరగతులు ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి ప్రాథమిక విద్యారంగాన్ని నిర్వీర్యంచేశారన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, 62 సంవత్సరాలకు పెంచిన పదవి వీరమణ ప్రయోజనాన్ని జనవరి 2022 నుంచి ఆర్థిక ప్రయోజనం కలిగే విధంగా చూడాలన్నారు.రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందంటూనే 1వ తేది జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఎందుకు ఏర్పడిందని వారుప్రశ్నించారు. రాష్ట్రకౌన్సిలర్ ప్రసాద్, జిల్లా సబ్‌కమిటీ సభ్యులు వీరేశ్వర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటేశ్వర్లు,మహబూబ్‌వలి, దస్తగిరి పాల్గొన్నారు.

## తారకరత్న హఠాన్మరణం టిడిపికి తీరని నష్టం..

**ఆదోని,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** టిడిపి రాష్ట్ర నాయకులు,ప్రముఖ సినీ హీరో నందమూరి తారకరత్న హఠాన్మరణం జీర్ణించుకోలేకపోతున్నామని తెదేపా సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మదిరె భాస్కర్‌రెడ్డి,టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,బసాపురం రామస్వామి,మైనార్టీ నాయకుడు సొదీ రవూఫ్,వడ్డెమాన్ గోపాల్,మాజీ కౌన్సిలర్ రామచంద్ర,సోమ శేఖర్‌రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ 23రోజుల పాటు తారకరత్న మృత్యువుతో పోరాడినా ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తారకరత్న అందరిని ఆప్యాయంగా పలకరిస్తాడన్నారు. జన్మదినం జరుపుకోవాల్సిన సమయంలో కానరాని లోకాలకు వెళ్లడం తమను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాముడు, గిరిధర్,రామకృష్ణ,పక్కీరప్ప,శ్రీనివాస్,చాకలి నాగరాజు, తిమ్మప్ప,లింగయ్య, నాయకులు పాల్గొన్నారు.

## నాటుసారా, కర్ణాటక మద్యం పై దాడులు

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని సింగరాజుమలై కొండపై సెబ్ సీఐ హరిక్రిష్ణ ఆధ్వర్యంలో నాటుసారా తయారీపై సెబ్ అధికారులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఇందులో వాల్మీకి నగర్‌కు చెందిన బోయ హరిక్రిష్ణ, బి.రమేష్‌లను అరెస్టు చేసి 400 లీటర్ల ఊటను నశింపజేసి, నాలుగు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అలాగే ఆదోని పట్టణంలోని ఇందిరా నగర్‌లోని హెచ్.రవిని, క్రాంతినగర్‌లోని కె.రవిని వారి వద్ద 40 ఓసీ డీలక్స్ విస్కీ ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసి, మొత్తం నలుగురిని రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని కలిగి ఉన్నా తరలించినా, నాటుసారా తయారు చేసి, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు.సెబ్ ఎస్ఐ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

**మాధవరం(మంత్రాలయం),ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు ఆదివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా రాత్రి సమయంలో తుంగభద్ర నదిలోని ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసి పట్టేకున్నట్లు తెలిపారు.రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్‌చేసి రెవిన్యూ అధికారులకు అప్పజెప్పినట్లు పేర్కొన్నారు.ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

## అనుమాన స్పందముగామహిళ మృతి

**కోవెలకుంట్ల ,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** మండల పరదిలోని రేవనూరు గ్రామంలో అనుమాన స్పందములో మహిళ మృతి చెందిన సంఘటన అదివారము సాయంత్రము చోటు చేసుకుంది వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల మండల పరదిలోని రేవనూరు గ్రామంలో వ్యవసాయ కూలీ అయిన నేనేటి దేవమ్మ (50) అనే మహిళ కూలీ పనినిమిత్తము శనగలు పట్టే మిషన్‌కు కూలీకి వెళ్లినట్లు సమాచారము అయితే శనగలు కిందకు పోసిన పిదప ఇంకా ఉన్నాయంటు మిషన్‌లోని తొట్టికి అమె దడిగినట్లు సమచారము అ సమయంలో అమె మెడకు ఉన్న టవల్‌చుట్టుకుని అమె తొట్టిలో పడి మృతి చెందినదని అయితే అమె అరోగ్యము సరిగా లేక మృతి చెందినదని కొందరు ఇలా బిన్న వాదనలు వినిపిస్తున్నాయి అయితే అమెను పోస్టు మార్టం చేస్తే అసలు విషయం తెలుస్తుందని మరికొందరు అంటున్నారు.దీనొఇతో మహిళ మృతి అనుమాన స్పందముగా మారిందని అంటున్నారు.

## శైవక్షేత్రాల్లో ఎద్దుల బలప్రదర్శన

**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః** మండలంలో వెలసిన ఓంకారం, శివనంది, విష్ణునంది క్షేత్రాల్లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురష్కరించుకొని రాష్ట్రస్థాయి ఎద్దుల బల ప్రదర్శన పోటీలు ఓంకారం చైర్మన్ అన్నెం విశ్వనాథ్‌రెడ్డి, ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి,మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, శివనంది చైర్మన్ నాయుడు, నిర్వాహకులు వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ, రాగాల బాబులు విష్ణునంది నిర్వాహకులు అంబటి ప్రతాపరెడ్డి, తిరుపంరెడ్డి, సర్పంచ్ పల్లె నాగమణి, సోమశేఖర్‌రెడ్డి, పల్లె కృష్ణవేణి అధ్వర్యంలో ఎద్దుల పోటీలు ముమ్మరంగా జరిగాయి. ఓంకార క్షేత్రంలో అరుపండ్ల విభాగం పోటీలు నిర్వహించారు. అరుపండ్ల విభాగంలో మొదటి బహుమతి బారెడ్డి కేశవరెడ్డి,2,3,4 బహుమతులను ఆలయ చైర్మన్ అన్నెం విశ్వనాథ్‌రెడ్డి, ఎంపీపీ దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, మండల కన్వీనర్ బారెడ్డి, శ్రీనివాసరెడ్డి,పిట్లం నాగేంద్రారెడ్డి,రామసుబ్బారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు.

# మహిళ పొదుపు సంఘాలను మోసం చేస్తున్న అధికారులు..!?

**పత్తికొండ, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** మండలంలోని ఎంఎంఎస్ ఆఫీస్‌లో మహిళా మార్ట్ పేరుతో అధికారులు పొదుపు సంఘాల నుండి వసూళ్లకు పాల్పడుతున్నారు. పత్తికొండ మండలంలో మహిళా పొదుపు సంఘాల నుండి అధికారులు ఒత్తిడి చేసి మోసానికి పాల్పడుతున్నారని మహిళా సంఘాలు ఆరోపిస్తున్నారు. గతంలో పత్తికొండ జనరిక్ మెడికల్ స్టోర్ పేరుతో కొంత మంది అధికారులు వసూళ్లు చేశారని ఆరోపించారు. జనరిక్ మెడికల్ స్టోర్ మాదిరిగా మహిళా మార్ట్ పేరుతో వసూళ్లు చేసుకునే కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఒక్కొక్క గ్రూప్ నుండి రూ. 4వేలు పైగా వసూళ్లు చేస్తున్నారని ఒక్కొక్క మహిళ రూ. 400లు ఇవ్వాలని చెబుతున్నారు. ఇలాంటి వసూళ్ల కార్యక్రమాలు చేపడుతూ వారి జేబులు నింపుకునే ప్రయత్నం చేస్తున్నరన్నారు. ఏ పొదుపు మహిళా సంఘంలోని మహిళకైనా మహిళా మార్ట్ పై అభిప్రాయం లేకపోయిన జిల్లా అధికారులు ఒత్తిడిచేసి వసూళ్లు చేయాలని కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఆరోపిస్తున్నారు. జనరిక్ మెడికల్ స్టోర్ మాదిరిగా మహిళా మార్ట్ అవుతుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరు ఎవరి ప్రయోజనాలు కోసం ఈ మహిళా మార్ట్ ఏర్పాటు చేస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడిందన్నారు. కొంత మంది అధికారులు పదవి విరమణ సమయం దగ్గరపడుతున్న సమయంలో ఇలాంటి వసూళ్లకు పాల్పడుతూ వారి జేబులు నింపుకోవడానికి మహిళా సంఘాల నుంచి దోచుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జిల్లాస్థాయి అధికారుల లోపాయి కారి ఒప్పందం వల్లనే ఇలా జరుగుతుందన్నారు. మహిళలు తమకిచ్చిన రుణాలలో కొంత మంది జీవనోపాధి సాగిస్తున్న ఇలాంటి కొత్త కొత్త పథకాలు తీసుకురావడం వల్ల అధికారులకే ఉపయోగం తప్పా ప్రజలకు, మహిళలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. పత్తికొండ మండలంలో మహిళా సంఘాలు దాదాపు 1200పైగా ఉన్నాయన్నారు. ఒక్కొక్క గ్రూపు నుండి రూ. 4వేలు వసూళ్లు చేస్తే దాదాపు రూ. 56లక్షలు అవుతుందన్నారు. ఇంత పెద్ద మొత్తం పై కొంత మంది అధికారుల కన్నుపడిందని పలువురు మహిళలు చర్చించు కుంటున్నారు. గతంలో జనరిక్ మెడికల్ స్టోర్ ఏర్పాటు చేసి కొన్ని రోజు తాత్కాలికంగా నడిపించారన్నారు. జనరిక్ మెడికల్ స్టోర్ల ఏర్పాటులో కూడా అధికారులు పెద్దమొత్తంలో మిగిలించుకుని అధికారులు జేబులు నింపు కున్నరన్నారు. కొంత మంది అధికారులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మహిళా సంఘాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఇలాంటి ప్రాజెక్టులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని మహిళా సంఘాలు పేర్కొంటున్నాయి.

## నందమూరి తారకరత్నకు టీడీపీ శ్రేణుల అశ్రునివాళి

**బేతంచెర్ల, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** సినీ నటుడు నందమూరి తారకరత్న అస్వస్థతకు గురై కోలుకోలేక మృతి చెందడంతో టీడీపీ శ్రేణులు స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం అశ్రునివాళులర్పించారు. మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, తిరుమలేశ్వర చౌదరి, ఉన్నం చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో తారకరత్న చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసేందుకు వచ్చిన తారకరత్న అస్వస్థతకు గురై మృతి చెందడం నందమూరి అభిమానులతోపాటు పార్టీకి తీరనిలోటని వారు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నం సుధాకర్, ఆవుల రామకృష్ణ, టైలర్ రాముడు, ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్, క్రిస్టియన్ కమిటీ ప్రెసిడెంట్ మేకల నాగరాజు, నంద్యాల పార్లమెంట్ అధికార ప్రతినిధి రూబెన్, లోకేష్ గౌడ్, రేగటి భీమారెడ్డి, రామాంజనేయులు, నంద్యాల మధు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతులు కళ్యాణోత్సవం

**బేతంచెర్ల, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా లింగోద్భావ అనంతరం మండలంలోని శైవక్షేత్రాల్లో శివపార్వతుల కళ్యాణోత్సవం ఆదివారం తెల్లవారుజామున కన్నుల పండువగా జరిగింది. ముచ్చట్ల మల్లికార్జునస్వామి, భ్రమరాంబిక దేవిల కళ్యాణాన్ని ఎంబాయి సమీపంలోని భోగేశ్వరస్వామి, నీలకంఠేశ్వరస్వామి, బుగ్గానిపల్లె శ్రీ మకరత నాగలింగేశ్వరస్వామి, పార్వతిదేవిల కళ్యాణ మహోత్సవాన్ని ఆయా వేదపండితులు, అర్చకులు కన్నులపండువగా నిర్వహించారు. భక్తులు శివపార్వతుల కళ్యాణతంతును వీక్షించి తరించిపోయారు. శ్రీ ముచ్చట్ల మల్లికార్జునస్వామి క్షేత్రంలో ఆర్యవైశ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో ఈవో మద్దిలేటి, మాజీ గ్రూప్‌టెంపుల్ చైర్మన్ గుండా జగన్‌మోహన్, ముచ్చట్ల ఆలయ దాతలు యామసాని మోహన్‌రెడ్డి, శేషఫణిశెట్టి, పలువురు ప్రముఖులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బోయ ఈరప్ప మృతి పార్టీకి తీరనిలోటు

**కౌతాళం, ఫిబ్రవరి19, ప్రభాతవార్త ;** మండలంలోని గుడికంబాలి గ్రామంలో బోయ ఈరప్ప అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర రైతుసంఘం కార్యదర్శి అడివప్పగౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అడివప్పగౌడ్ మాట్లాడుతూ బోయ ఈరప్ప మృతి టీడీపీకి తీరని లోటన్నారు. నివాళులు అర్పించిన వారిలో టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ గోపాల్, కాత్రికి చంద్ర, శరణయ్య, మల్లప్పగౌడ్, గోపాల్, వలీబాషా, మఠ్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా పోరాడుదాం..
## నికర జలాలను పరిరక్షించుకుందాం

**కౌతాళం, ఫిబ్రవరి19, ప్రభాతవార్త ;** రైతులు ఐక్యపోరాటాల ద్వారా తుంగభద్ర నికర జలాల పరిరక్షణ కోసం ఉద్యమిద్దామని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మండలకేంద్రమైన కౌతాళంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీ రైతుసంఘం జిల్లా నాయకులు సాయిబాబా మాట్లాడుతూ



అప్పర్ భద్ర వల్ల మన నికర జలాలకు నష్టం వాటిల్లుతుందన్నారు. రాయలసీలో ఉన్న శాసనసభ్యులు గానీ, కనీసం దిగువ శ్రేణి నేతలు గానీ ఒక్కరంటే ఒక్కరు కూడా నోరు మెదపడం లేదన్నినరు. ఎందుకింత మౌనంగా ఉన్నారో తెలియడం లేదన్నారు. ఇంత లాలూచీ పడడం వెనక గల కారణాలు ఏమిటో తెలియడం లేదన్నారు. అప్పర్ భద్ర నిర్మాణం అసలుకే ఎసరు పెడుతుంది, ఒకవైపు కర్ణాటక ప్రభుత్వం కేటాయింపులు ఉంటాయంటుంది, మరొకవైపు రాయలసీమతో పాటు తుంగభద్రపై ఆధారపడిన మిగతా ప్రాంతాల మనుగడ సమస్యగా మారిందన్నారు. ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు రాయలసీమలో సీలింగ్ కమిటీ నాయకులు, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి చేపట్టబోయే పాదయాత్రకు తాము సంఘీభావం ప్రకటిస్తున్నామన్నారు. అందరూ కూడా రాజీయాలకు అతీతంగా ఈ యాత్రలో పాల్గొని ఈనెల 28న ఆదోని రీక్రియేషన్ క్లబ్ గ్రౌండ్‌లో జరిగే తుంగభద్ర నికర జలాల పరిరక్షణ సభలో పాల్గొనాలని కోరారు. అలాగే ఇక్కడ ఉన్న అన్ని రకాల రాజకీయ పార్టీ సంఘాలు పాల్గొనాలని కోరారు. ఆర్‌సీసీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, అనిల్, ఉమ్మిసలీం, టిప్పుసుల్తాన్, బసవరాజ్, షేక్షావలి, నభి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ నీలకంఠేశ్వరస్వామి రథోత్సవ వేడుకలు

**– గూడూరు, గుడిపాడు, చనుగొండ్ల గ్రామాలలో జరిగిన రథోత్సవ వేడుకలు**

**గూడూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** గూడూరు నగర పంచాయతీలో వెలసిన శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా సాగింది. అదే విధంగా మండలంలోని గుడిపాడు, చనుగొండ్ల గ్రామాలలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీనాగలింగేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మహాశివరాత్రి పండుగ సందర్భంగే ఆయా గ్రామాలలో జరిగే రథోత్సవ వేడుకలకు ఆయా గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలి వచ్చి దేవ దేవుళ్లకు ప్రత్యేక పూజలు గావించి రథోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. రథోత్సవ వేడుకల సందర్భంగా ఆయా గ్రామాలలో ఆలయ భక్త బృందం కోలాటాలు, చెక్కభజనలు ఎంతో ఆకట్టుకున్నాయి. భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా గ్రామాలలో జరిగిన రథోత్సవ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించేందుకు గూడూరు పోలీసులు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. వేడుకల్లో గ్రామ పెద్దలు చంద్రారెడ్డి, రంగారెడ్డిలు పాల్గొన్నారు.

## కోడుమూరులో ఎన్నికల కోడ్ ఉల్లంగన

**– ప్రధాన రహదారుల్లో వెలసిన రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు**

**కోడుమూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వచ్చేసింది. ఎన్నికలకు సంబంధించిన కోడ్ నిబంధనలను కూడా వచ్చేసాయి. కాగా కోడ్ వచ్చినా వాటిని అమలు పర్చడంలో ఎన్నికల అధికారులు ఘోరంగా విఫలమయ్యారని తెలుస్తోంది. మండల కేంద్రమైన కోడుమూరులో కోట్ల సర్కిల్ దగ్గర ఉన్న కోట్ల విగ్రహానికి తెరవేశారు. అలాగే ఇక్కడ మరో చోట ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహంకు తెర వేయడం మరవడం గమనార్హం. అదే విధంగా పట్టణ పురవీధుల గుండా వెలసిన ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించిన ప్రచారాలకు ఉపయోగించిన ఆయా రాజకీయ పార్టీలకు చెందిన ఎమ్మెల్సీల అభ్యర్థుల ఫ్లెక్సిలను తొలగించక పోవడం శోచనీయం. పట్టభద్రులకు, ఉపాధ్యాయ నియోజకవర్గాల స్థానాలకు జరిగే ఎమ్మెల్సీల ఎన్నికలల్లో పోటీ చేసే ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు పట్టణంలో భారీ ఎత్తున వెలిసిన ఫ్లెక్సీలు ఎన్నికల నియమావళికి తీవ్ర ప్రభావాలు చూపుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫ్లెక్సీలు అన్ని చోట్ల తొలగిస్తున్నా కోడుమూరులో మాత్రం ఇక్కడ ఉన్న ఎన్నికల అధికారులు తొలగించక పోవడంపై స్థానికులు పెదవిరుస్తున్నారు.

## తెలుగు నాగరమణ టిఎన్ఆర్ ఉచిత వివాహ పరిచయ వేదిక వెబ్‌సైట్ ప్రారంభం

**: టిసి మద్దిలేటి లాయర్ శ్రీనివాసులు మత్స్యకార సంఘం నాయకులు....**

**కర్నూలు క్రైమ్, ఫిబ్రవరి, 19, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలలోని గంగ పుత్రుల(బెస్త)కుటుంబాల కోసం టిఎన్ ఆర్ ఉచిత వివాహ పరిచ వేదిక వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవాలని కర్నూలు మత్స్యకార సంఘం నాయకులు టిసి మద్దిలేటి లాయర్ శ్రీనివాసులు సూచించారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని వినాయక ఆలయం సమావేశం మందిరంలో తెలుగు నాగ రమణ టిఎన్ ఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వివాహ పరిచయ వేదిక వెబ్‌సైట్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కర్నూలు మత్స్యకార సంఘం నాయకులు టిసి మద్దిలేటి లాయర్ శ్రీనివాసులు హజరయ్యారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ గంగపుత్రుల కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు ఉచితంగా వివాహాలు జరిపించేందుకు టిఎన్ఆర్ ఉచిత వివాహ పరిచయ వేదిక వెబ్ సైట్‌కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ వెబ్‌సైట్‌ను ప్రార ంభించిన తెలుగు నాగరమణ ను వారు అభినందించారు. ఈ ఉచిత వివాహ వేదికను ఏర్పాటు చేయడం వర్షించదగ్గ విషయం అన్నారు. ఈ అవకాశాన్ని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక ప్రాంతాల గంగపుత్రులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఇప్పటికే ఉచితంగా 500 వివాహాలు జరిపించిన ఘనత టిఎన్ఆర్ ఉచిత వివాహ పరిచయ వేదికకు దక్కిందన్నారు. సులభంగా వెబ్‌సైట్ నందు తవ పిల్లల వివాహాలకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేలా రూకల్పనా చేయడం జరిగిందని కావున ఈవెబ్‌సైట్ ద్వారా ఎలాంటి ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా తమ పిల్లల వివాహాలు జరుపుకోవచ్చు అని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నంబర్ 7981106426 నందు కూడా సమాచారం తెలుసుకునేలా అవకాశం కల్పించినట్లు వారు పేర్కొన్నారు. గంగ పుత్రులు ఐక్యత లేకపోవడంతో వెనుకబడి ఉన్నారని ఐక్యత చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ మధ్యకాలంలో గంగపుత్రులు ఐక్యత సాధించడంతో ప్రభుత్వం గుర్తించి ఎమ్మెల్సీ కేటాయించడం పట్ల హర్షం వ్యకత ం చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ వేణుగోపాల్ డాక్టర్ కదిరి రమేష్ పాటూరు శివ జలగిరి వెంకటేశ్వర్లు సుభాష్ చంద్రబోస్ విశ్రాంత్ తహసీల్దార్ రామన్న జిరాక్స్ వెంకటేశ్వర్లు రామయ్య గంగపుత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**బేతంచెర్ల, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** భరతమాతను పరాయి పాలన నుండి విముక్తి కల్పించడంలో అలుపెరగని పోరాటం చేసిన మరాఠయోధుడు శ్రీ ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, భజరంగదళ్, గణేష్ ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించిన ఆయా సంఘాల ప్రతినిధులు అనంతరం పట్టణంలోని కొత్తబస్టాండ్ నుండి ఆంజనేయస్వామి దేవాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరు హుస్సేన్‌రెడ్డి, మధుమోహన్‌రెడ్డి, చంద్రమౌళీశ్వరరెడ్డి, సమరసత ఫౌండేషన్ నంద్యాల జిల్లా కార్యదర్శి నామమోహన్‌రెడ్డి, పలువురు ప్రముఖులు, యువకులు, హిందు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కన్నులపండువలా సంగమేశ్వరుని కళ్యాణ మహోత్సవం

**కొత్తపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** మండలంలోని ప్రసిద్ద పుణ్యక్షేత్రంలో వెలసిన సప్తనదుల సంగమేశ్వరంలో ఆదివారం శ్రీలలిత సంగమేశ్వరస్వామిఅమ్మవార్ల కళ్యాణ మహోత్సవం అశేష భక్తజనం మధ్య కన్నుల పండువలా జరిగింది. అత్యంత రంగరంగ వైభవంగా అలంకరించిన కళ్యాణ వేదికపై స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులు ఆశీనులకాగా సాంప్రదాయబద్దంగా, భాజాభజంత్రీలు మోగుతుండగా ఆలయ అర్చకులు తెలకపల్లి రఘురామశర్మ కళ్యాణం నిర్వహించారు. అంతకు ముందు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బంగారు వ్యాపారి ఆత్మహత్య

**నందికొట్కూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** పట్టణంలో బంగారు వ్యాపారం చేసే ఉస్మాన్‌బాష(37) అనే వ్యక్తి శనివారం విషం త్రాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. పట్టణంలో హాజనగర్‌కు చెందిన ఉస్మాన్‌బాష గత కొంత కాలంగా బంగారం వ్యాపారం చేస్తున్నాడు, ఇటవలే అతను వ్యాపారంలో నష్టపోయి అప్పుల ఊబిలో చిక్కుకొని కుటుంబ కలహాలతో తీవ్ర ఇబ్బందులకు గురి అయినట్లుగా చర్చించుకుంటున్నారు, శనివారం దుకాణంలోనే విషం త్రాగి కుప్పకూలడంతో ఆస్పత్రికి తరలించేలోగా మృతి చెందినట్లుగా తెలిసింది. మృత దేహాన్ని పోర్టుమార్టం నిమిత్తం స్తానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు మృతిపై విచారిస్తున్నట్లుగా తెలిపారు.

## ప్రథమ స్థానంలో నిలిచిన మండ్లెం పొట్టేలు

**పగిడ్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల కేంద్రమైన పగిడ్యాలలోని బంగ్లా సర్వేశ్వర ఆలయ సమీపంలో యాదవ, కురువసంఘాల అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పొట్టేళ్ల పోటీలలో ప్రథమస్థానంలో మండ్లెం గ్రామానికి చెందిన ఖాదర్‌భాష పొట్టేలు నిలిచింది. రెండవ స్థానంలో తిమ్మాపురం హనుమన్న పొట్టేలు, మూడవ స్థానంలో చెరుకుచర్ల వంశీ పొపపట్టేలు, నాల్గవ స్థానంలో నాగటూరు సాయి పొట్టేలు నిలిచింది. మొదటి బహుమతి రూ. 10,000లు, రెండవ బహుమతి రూ. 8,000లు, మూడవ బహుమతి రూ. 5000లు, నాల్గవ బహు మతి రూ. 3,000లు విజేతలైన పొట్లేళ్ల యజమానులకు దాతలు అందజేశారు. సర్పంచ్ పెరుమాల శేషన్న, యాదవ కురువ సంఘాల నాయకులు శెట్టిమాన్ మధు, జమ్మన్న, పెద్ద నరసింహులు, సిద్ధివినాయక గ్రూప్ సభ్యులు యాదవ, కురువ సంఘాల పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మగుండంలో దీక్షాహోమం పూజలు

**– రథోత్సవానికి సిద్ధమవుతున్న రథం**

**వెల్దుర్తి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని శైవక్షేత్రమైన బ్రహ్మగుండంలో ఆదివారం దీక్షాహోమం పూజలు ఆలయ కమిటీ చైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, ఇఒ టి. హనుమంతరావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ దీక్షాహోమం, పారాయణం పూజలు వేదపండితులు యార్లపాటి శ్రీధర్‌శర్మ, అర్చకులు నాగరాజు, శివలు నిర్వహించారు. బలిహారంతోపాటు ఉత్సవమూర్తులకు వారు ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు బ్రహ్మేశ్వరస్వామి, గంగాదేవి, గౌరిదేవి అమ్మవార్లకు పూజలు చేశారు. ఆలయ చైర్మెన్, ఇఒలు ఆయకట్లవారితో కలిసి సోమవారం జరిగే రథోత్సవానికి ఏర్పాట్లు చేశారు. వెల్దుర్తి సిఐ పి. యుగంధర్ ఆధ్వర్యంలో, వెల్దుర్తి ఎస్సై పి. చంద్రశేఖర్‌రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామసేవకులు, ఆలయ సిబ్బంది మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## 'శివాలయాల్లో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు..'

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** మండలంలోని నేలబిలం మల్లేశ్వరస్వామి, కొలిమిగుండ్ల లలితాసుందరేశ్వరస్వామి ఆలయాల్లో ఆదివారం పలువురు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి ఉత్సవాల్లో బాగంగా భక్తులు ఆలయాల్లో ప్రత్యేక అర్చనలు, అభిశేఖాలు నిర్వహించి ముక్కులు తీర్చుకున్నారు. స్థానిక లలితా సుందరేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు నరసింహప్రసాద్, రాఘవేంద్రప్రసాద్‌ల స్వామి వారికి వేద మంత్రోచ్చరణల మధ్య అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి ఉత్సవాల్లో బాగంగా భక్తులు పెద్ద ఎత్తున శివాలయాల్లో పూజలు చేశారు.

## జాగృతి కలిగి జ్ఞానం పొందడమే శివరాత్రి జాగరణ

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** జాగృతి కలిగి జ్ఞానం పొంది ఇతరులకు దైవజ్ఞానం తెలియజేయడమే శివరాత్రి జాగరణ అని త్రైత సిద్ధాంతం హిందూ జ్ఞానవేదిక ప్రబోధ సేవా సమితి కల్లూరి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఓం నమశివాయ అనే పంచాక్షరి మంత్రం స్మరిచడం వల్ల పరమాత్మకు పంచభూతాలకు గుర్తుగా ఉంటుందన్నారు. శివరాత్రిలో శి అంటే అగ్నికి గుర్త, వ అంటే నీటికి గుర్తు అని, ఖర్మను కాల్చివేసే అగ్నిని జ్ఞానాగ్ని అంటామన్నారు. రాత్రి అంటే త్రిగుణంలేని మోక్షానికి గుర్తు అన్నారు. త్రైత సిద్దాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంధాలు చదివి స్వామివారి ప్రసంగాలు విని ఆత్మజ్ఞానాన్ని తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో త్రైత సిద్ధాంతం హిందూ జ్ఞానవేదిక ప్రబోధ సేవా సమితి కల్లూరి కమిటీ అధ్యక్షులు, సభ్యులు పురుశోత్తమ్, నాగభూషణం, అనిల్, ఓబులేసు, ఆశోక్, శివ, ఈశ్వరయ్య, అక్షిత్, లక్ష్మీ, శేషు, చరణ్, పూజిత, లత తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23వ తేది అర్ధరాత్రి వరకు ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు రిజిస్ట్రేషన్

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీచేసింది. కర్నూలు, కడప, అనంతపురం ఉమ్మడి జిల్లాల పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి 19న నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదలయింది. దీంతో ఎన్నికల కమిషన్ ఇంకా ఓటర్లు నమోదుకానివారికి చివరి అవకాశంగా ఈనెల 23వ తేది అర్ధరాత్రి 12 గంటల వరకు ఓటునమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. అన్‌లైన్ ప్రక్రియలో పట్టభద్రుల ఓట్లు కేవలం 3,4 నిమిషాల్లో నమోదు చేసుకోవచ్చు. సిఇఒ వెబ్‌సైట్‌లోకి వెళ్లి లింక్‌మీద క్లిక్‌చేస్తే ఫారం-18 కనెక్టు అవుతంది. అందులో గ్రాడ్యుయేట్ నియోజకవర్గం అనే చోట నియోజకవర్గ ప్రాంతాన్ని సెలెక్టు చేసుకుంటే పక్కన ఎంపిక అనే చోట క్లిక్‌చేస్తే మనయొక్క పోటోలు, గ్యాలరీలో నుంచి సెలెక్టు చేసి అప్లోడ్ అనే బటన్‌మీద క్లిక్ చేస్తే మన ఫోటో అటాచ్‌డ్ అవుతుంది. ఫోటో సైజు 100 కెబి అంతకంటే తక్కువగా ఉండాలి. అప్లికేషన్ ధరఖాస్తులో పూర్తిపేరు, చిరునామా, వివరాలు నమోదుచేసి మన ఎపిక్ ఓటరు నంబరు ఎంటర్ చేసి అనంతరం అధార్ నంబరును ఎంటర్‌చేస్తే సరిపోతుంది. గ్రాడ్యుయేట్ సెక్షన్ వద్ద డిగ్రీ అయితే గ్రాడ్యుయేట్ అని డిప్లొమో అయితే డిప్లొమో సెలెక్టు చేసుకొని మనం చదివిన డిగ్రీని యూనివర్శిటిని పాస్ అయిన సంవత్సరాన్ని ఎంటర్ చేసి సర్టిఫికెట్ అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అనంతరం సబ్‌మిట్ బటన్ నొక్కితే ఓటరుగా నమోదుకావచ్చుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల కమిషన్ కోరింది.

## శివరాత్రి ఉత్సవాలకు భక్తులకై ఉచితబస్సులు ఆటోలు ఏర్పాటు..

**వెల్దుర్తి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలో వెలసిన బ్రహ్మగుండం పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా వెల్దుర్తి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మహిళల కోసం ఏర్పాటుచేసిన ఉచిత ప్రైవేట్‌బస్సులను ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి, సిబ్బందితో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా వెల్దుర్తి పట్టణానికి చెందిన ఆర్యవైశ్యసంఘం నాయకులు కొట్రా సంచుల భాస్కర్‌శెట్టి కుటుంబసభ్యులతో కలిసి భక్తుల సౌకర్యం కోసం బ్రహ్మగుండానికి వెళ్లే భక్తులకై వెల్దుర్తి నుంచి బ్రహ్మగుండానికి దాదాపు 15 ఆటోలను ఉచితంగా ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో కోట్రా చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ ప్రత్యేకంగా అభినందించారు.

**–ఆర్యవైశ్యఅన్నసత్రంలో అన్నదానం, దాతలచే మజ్జిగ, త్రాగునీరు ఏర్పాటు..**

శ్రీ కామేశ్వరిసహితబ్రహేశ్వరస్వామి ఆర్యవైశ్యఅన్నసత్రం అధ్యక్షులు కీర్తిశేషులు తిరివీధి మధుసూధన్‌శెట్టి కుమారులు తిరివీధి అమర్‌నాథ్‌శెట్టి శివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకై అన్నదానం ఏర్పాటుచేశారు. పద్మవిద్యవికాస్ ప్రైవేట్ పాఠశాల నిర్వాహకులు బడేసాహెబ్ ఉపాధ్యాయులతో కలిసి భక్తులకై మజ్జిగను ఉచితంగా పంపిణీ చేశారు. అదేవిధంగా వడ్డెర కులస్తులు త్రాగునీరు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

**–ఉత్సవాల్లో అలరించిన శర్మాస్ యుపి పాఠశాల విద్యార్థుల కోలాటాలు..**

స్థానిక శైవక్షేత్రమైన బ్రహ్మగుండంలో వెల్దుర్తి పట్టణంలో ఉన్న శర్మాస్ యుపి పాఠశాల విద్యార్థులచే పాఠశాల నిర్వాహకులు రంగమ్మ మేడం ఆధ్వర్యంలో కోలాటాలు నిర్వహించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తిపాటలు వింటూ విద్యార్థులు రథోత్సవం కార్యక్రమం నిర్వహించే ప్రదేశంలో ఆర్యవైశ్యఅన్నసత్రంలో కోలాటాలు ఆడారు. బ్రహ్మగుండం వచ్చిన భక్తులకు విద్యార్థుల కోలాటాలు ఎంతగానో అలరించాయి. ఈ కోలాటాలు ఆడిన విద్యార్థులను ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి, బ్రహ్మగుండం చైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, ఇఒ హనుమంతరావు, ఆర్యవైశ్యఅన్నసత్రం నిర్వాహకులు తిరివీధి అమర్‌నాథ్‌శెట్టి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గ, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## పుంజుకుంటున్న టిడిపి..

**– అంత లేదంటున్న వైసిపి..**

**మద్దికెర, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** మద్దికెర మండలం అంటేనే టిడిపికి కంచుకోట ఆ కంచుకోట పుంజుకుంటుందని టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు అంటున్నారు. నియోజకవర్గంలో టిడిపికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చే మండలం మద్దికెర. ప్రస్తుతం ఈ మండలంలో వైసిపి పాగా వేసింది. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క చాన్స్‌తోనే కంచుకోట కదిలింది తప్ప మరొకటి లేదని టిడిపి వారు అనగా, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఆశీస్సులు, లోకల్‌గా వైసిపి తరుపున బలమైన అభ్యర్థులు బరిలో నిలవడంతోనే విజయం సాధించామని వైసిపి వారు అంటున్నారు. మరోమారు జగన్ సిఎం అవుతాడు మద్దికెర మండలం వైసిపి పరం అవుతుందని వైసిపి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మండలంలో టిడిపి పుంజుకునేది ఏమీలేదు ఎడవల్లి గ్రామంలో సర్పంచ్ టిడిపి అభ్యర్థి ఉండడంతో వారి ప్రమేయంతో 18కుటుంబాలు టిడిపిలో చేరాయనేది వైసిపి వారి వాదన.. కంచుకోట నిలబెట్టేందుకు టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుతం జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కంచుకోట నిలబెట్టుకుంటామంటున్నారు టిడిపి నాయకులు, కార్యకర్తలు.. ఏది ఏమైనప్పటికీ 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో ఏ పార్టీకి ఎంత మెజార్టీ వస్తుందో వేచిచూడాలి.

## రైల్వే ఆస్తులను కాపాడడం మన హక్కు

**– వైసిపి మండల కన్వినర్ గుమ్మనూరు నారాయణ**

**చిప్పగిరి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** రైల్వే శాఖకు సంబంధించి ఆస్తులను కాపాడడం మన హక్కు అని వైసిపి మండల కన్వినర్ గుమ్మనూరు నారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని గుమ్మనూరు, బంటనహాల్, ఖాజీపురం, కొట్టాల గ్రామాల్లో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, వైసిపి మండల కన్వినర్ గుమ్మనూరు నారాయణల సహకారంతో పలు గ్రామాల్లో ఆర్‌పిఎఫ్ అధికారులు రైల్వే శాఖపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కాలంలో రైలుపై రాళ్లురువ్విన సంఘటన జరగడం వల్ల ట్రాక్ పక్కనే ఉన్న గ్రామాల్లో ప్రజలకు ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేయడం వల్ల కలిగే ఇబ్బందులను తెలుపుతూ దానిమూలంగా వారు తీసుకునే కఠిన చర్యల గురించి ఏఎస్ఐ పిఎఫ్ కె రవిశంకర్‌రావు, ఏఎస్ఐ పిడి సి. హెచ్ శ్రీనివాసరావులు వివరించారు. అదేవిధంగా ప్రజలు ఆప్యాయంగా పెంచుకునే జంతువులను రైల్వే ట్రాక్‌పై వదలకూడదన్నారు. ప్రజలు రైల్లో ప్రయాణం చేసేటప్పుడు టికెట్ లేకుండ ప్రయాణం చేయడం వల్ల శిక్ష అర్హులు అవుతారని కావున రైల్లో ప్రయాణం చేసేటప్పుడు అందరు కూడా టికెట్ తీసుకోవాలన్నారు. రైల్వే శాఖపై ఎలాంటి దుశ్చర్యలలో పాల్గొనినా, ప్రోత్సహించినా వారికి కఠిన శిక్ష విధిస్తామని సూచించారు. అనంతరం గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించుటకు సహకరించిన వైసిపి మండల కన్వినర్ గుమ్మనూరు నారాయణకు ఆర్‌పిఎఫ్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. గుమ్మనూరు శ్రీధర్, అజయ్, చంద్రయ్య, నారి, సంగమేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## తారకరత్న మృతి పార్టీకి తీరనిలోటు

**దేవనకొండ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ప్రముఖ సినీనటుడు నందమూరి తారకరత్న మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని టిడిపి మండల కన్వినర్ విజయభాస్కర్‌గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం ముందు తారకరత్న ఆత్మకు శాంతి చేకూరాలని తెదేపా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తారకరత్న చాలా మంచి వ్యక్తి అని ఆయన మరణం తెదేపా పార్టీకి, సినీ రంగానికి తీరని లోటు అని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడిగింజల రంగన్న, ఉచ్చీరప్ప, రామారావునాయుడు, మల్లయ్య, సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి తిమ్మప్ప, పొట్లపాడు వెంకటేష్, మల్లికార్జునగౌడ్, మాల బండ్లయ్య, వెంకటస్వామి గౌడ్, డీలర్ బండ్లయ్య, రాజశేఖర్‌గౌడ్, నాగరాజుగౌడ్, చాంద్‌భాషా, తెలుగు యువత నాయకులు రాజాసాహెబ్, రామాంజిని తదితరులు పాల్గొన్నారు.

## చక్రయపేట వృషభాలకు మొదటి బహుమతి

**నందికొట్కూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పండుగను పురస్కారించుకొని పట్టణంలోని జీవనజ్యోతి హైస్కూల్ వద్ద నిర్వహించిన ఎద్దుల బండలాగుడు పోటీలలో విజేతలుగా నిలిచిన వృషభాల యజమానులకు దాతలు నగదు బహుమతులను అందజేశారు. మొదటి విజేతగా అనంతపురం జిల్లా చక్రయపేటకు చెందిన రవీంద్రనాథ్‌రెడ్డి వృషభాలకు రూ. 50 వేలు నగదు బహుమతిని దాత కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్‌కుమార్ అందజేశారు. రెండవ బహుమతి చిన్న నెలటూరు వృషభాలకు రూ. 40వేలు దాతలు అల్వాల రాంమూర్తి, కమతం వారు అందజేశారు. మూడవ బహుమతి రూ. 30 వేలు జల్లెళ్ళ గ్రామానికి వృషభాలకు దాతలు ఉండవెల్లి వారు, నాలుగవ బహుమతిరూ. 20వేలు ఖైరవాడి వృషబాలకు దాత మేఘాసోమనాథ్‌గౌడు, అయిదవ బహుమతి రూ. 15వేలు ఓర్వకల్లు వృషబాలకు దాత నడిపి లింగారెడ్డి, ఆరవ బహుమతి రూ. 10వేలు కొత్తపల్లి వృషబాలకు దాత వీరారెడ్డి కుమారులు అందజేశారు. అలాగే 7,8,9 విజేతలకు రూ. 8వేలు, రూ. 6వేలు, రూ. 5వేలు దాతలు అందజేశారు. మొత్తం 11 జట్లు పాల్గొన్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్‌కుమార్, జిల్లా శాప్ కో-ఆర్డినేటర్ స్వామిదాసు, ఎస్సై ఎన్. వి. రమణ తదితరులు పాల్గొన్నారు

## నికర జలాల రక్షణ కోసం జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి

**– రాయలసీమ ప్రజాసంఘాల నాయకులు పిలుపు**

**ఆలూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మిస్తున్న నేపథ్యంలో తుంగభద్ర నది ద్వారా కొనసాగుతున్న హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి, ఆర్‌డిఎస్, కెసి కాలువల నికర జలాల రక్షణ కోసం ఈ నెల 25 నుండి 28వ తేదీ వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని ఆర్‌సిసి నాయకులు రాజ్‌కుమార్, ఆస్పరి ప్రకాష్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం ఆలూరు పట్టణంలో రాయలసీమ ప్రజాసంఘాల నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఆర్‌సిసి అధికార ప్రతినిధి ఎల్లార్తి అర్జున్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందే కరువు ప్రాంతం, ఆపై వలసలు ఇక్కడ తిష్ట వేస్తూ ఉంటే ఇక్కడ పెండింగ్ ప్రాజెక్టులు నిర్మించాల్సిన ప్రభుత్వం విస్మరించడం దారుణమైన విషయమన్నారు. అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మిస్తే మన రాయలసీమ ఎడారిగా మారుతుందని అందుకే మన నికర జలాల రక్షణ కోసం అందరం కలిసి ఈ నెల 25 నుండి 28వ తేదీ వరకు నికర జలాల పరిరక్షణ పాదయాత్ర జరుగుతుందన్నారు. దీనికి బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నాయకత్వం వహిస్తారన్నారు. మన మనుగడ కోసం జరుగుతున్న ఈ యాత్రలో అందరు పాల్గొనాలని కోరారు. ఆర్‌సిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పత్తికొండ వడిలో నుండి హంద్రీనీవా కాలువ పోయినా చుక్క నీరు ముట్టే హక్కు లేకపోవడం ఈ ప్రాంత ప్రజల్ని వంచించడమేనన్నారు. అందుకే గత 4సం॥లుగా మేము పార్టీలకు అతీతంగా అందర్ని కలుపుకుని పోరాడుతున్నామన్నారు. కేంద్రప్రభుత్వం ఏకపక్షంగా కర్ణాటకకు నిధులు కేటాయించడం దాని పక్షపాతానికి నిదర్శనమన్నారు. పత్తికొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ క్రాంతి నాయుడు మాట్లాడుతూ తుంగభద్ర ప్రాజెక్టులో పూడిక పేరుతో ఉన్న కాలువలకే పూర్తి కోట రాక ఆయకట్టు ఎత్తిపోతున్న సందర్భంలో పిడుగుపాటులా అప్పర్‌భద్ర నిర్మాణం మనల్ని సజీవంగా సమాధి చేయ్యడమేనన్నారు. ఆర్‌సిసి అధికార ప్రతినిధి ఎల్లార్తి అర్జున్ మాట్లాడుతూ ఇక్కడ నిత్యం నీళ్ల, నిధుల నియామకాల కోసం పోరాడుతుంటే ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. అందుకే నికర జలాల కోసం జరుగుతున్న పాదయాత్రకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. ఆర్‌సిసి నాయకులు అనిల్, బసవరాజు, రామలింగ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** మండలంలోని తూడిచెర్ల, పారుమంచాల, తంగడంచ, జూపాడుబంగ్లా గ్రామంలోని శివాలయాల్లో శివపార్వతుల కళ్యాణమహోత్సవం ఆదివారం తెల్లవారుఝామున లింగోద్భవ అనంతరం వైభవంగా జరిగింది. తూడిచెర్లలోని శ్రీశంకరమల్లేశ్వరస్వామి దేవాదాయశాఖాధికార్లు స్వామివార్లకు సాంప్రదాయ బద్ధంగా పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం పెళ్లి కుమారుడు, పెళ్లికూతురు తరుపున శ్రీనివాసశర్మ దంపతులు కళ్యాణమండపంలో కూర్చొని వివాహానికి సంబంధించిన ఏర్పాట్లు చేశారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య కన్నుల పండుగగా స్వామివారి కళ్యాణ మహోత్సవం జరిగింది. ఉదయం శ్రీ భ్రమరాంభ అమ్మవారికి సామూహిక భోనాల పాదయాత్ర నిర్వహించారు. ఉత్సవమూర్తులను గ్రామపురవీధుల గుండా ఊరేగించారు. స్వామివార్లకు ఊయాల పల్లకి నిర్వహించారు. అదే విధంగా పారుమంచాలలో మార్కొండేయ స్వామి దేవాలయంలో ధర్మకర్త ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం అగంరంగ వైభవంగా జరిగింది. తంగడంచలో అర్ధరాత్రి లింగోద్భావం అనంతరం శ్రీ కాశీవిశ్వనాథస్వామివారి కళ్యాణమహోత్సవం జరిగింది. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిమ్మగురుడు, పక్కీరప్ప స్వాముల రథోత్సవ వేడుకలు

**:- భక్తులతో కిటకిటలాడిన బోరబండ**

**:- వేదమంత్రాల నడుమ నేత్రానందంగా స్వాముల రథోత్సవం**

**తుగ్గలి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామసమీపంలోని బోరబండ అటవీ ప్రాంతంలో వెలసిన తిమ్మగురుడు, పక్కీరప్ప స్వాముల రథోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్దలతో వైభవంగా జరిగాయి. కింద గుడి తిమ్మగురుడు స్వామి, పైగుడి పక్కీరప్ప స్వామిల రథోత్సవ వేడుకలను ఆలయాల నిర్వాహకులు సుదర్శన్‌రెడ్డి, అప్ప వేణు, ఆలయ కమిటీ సమక్షంలో పూజ అనంతరం సాయంత్రం స్వాముల వారి విగ్రహాలను రథంపై నిలిపి వేదమంత్రాలతో వేలాదిమంది భక్తుల నడుమ నేత్రానందంగా గోవింద నామ స్మరణలతో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి రథాన్ని లాగారు. తిమ్మగురుడు, పక్కీరప్ప స్వాముల వారి రథోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తరలివచ్చి స్వామి వారికి నిరాజనాలు సమర్పించారు. ముందురోజు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి స్వాముల వారిని దర్శించుకుని తమ మొక్కును చెల్లించుకుని ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి జాగరణ చేశారు. దీంతో భక్త జనసంద్రంతో కొండ ప్రాంతం అంతా భక్తులతో పులకించిపోయింది. తిమ్మగురుడు, పక్కీరప్ప స్వాముల రథోత్సవ వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ జొన్నగిరి ఎస్ఐ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## కేరళతో మ్యాచ్‌కు విద్యార్థి ఎంపిక

**మద్దికెర, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరకు చెందిన కాటూరి ప్రభాకర్, మెరియమ్మ ఏకైక కుమారుడు ప్రమోద్ గుంతకల్ శంకర్ నంద కాలేజీలో డిగ్రీ అభ్యసిస్తున్నాడు. అయితే ప్రమోద్‌కు క్రికెట్‌పై ఎక్కువ మక్కువ ఉండడంతో గ్రహించిన అధ్యాపకులు అతని ఆటతీరును పరిశీలించి ఉన్నతస్థాయికి ఎదిగేలా శిక్షణ ఇచ్చారు. ఈ క్రమంలో ఎస్‌కె యూనివర్సిటీ తరుపున సౌత్‌జోన్ క్రికెట్ మ్యాచ్‌కు సెలెక్ట్ అవ్వడం జరిగింది. 21వ తేదీన బెంగళూరులో కేరళతో సౌత్‌జోన్ తరుపున క్రికెట్ ఆడుచున్నాడు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ చిన్న నాటి నుండి క్రికెట్ చాలా కష్టమైనా ఇష్టంగా ప్రేమిచానన్నారు. మా ర్లో వాళ్ల క్రికెట్ ఆడుతుంటే వివిధ రకాలుగా అనేవారు అవన్నీ ఏం పట్టించుకోకుండ నా ప్రయత్నం నేను చేయడంతో నేను ఇక్కడి వరకు రావడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మా కోచ్ శిక్షణతో అంచెలంచెలుగా ఎదుగుతానని అన్నారు. సెలెక్ట్ అవ్వడంతో తల్లిదండ్రులు, అధ్యాపకులు, కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం క్రీడాదుస్తులు అందుకున్నాడు.

